నాటిక:

అడవి గాచిన వెన్నెల

(గత సంచిక తరువాయి)

★

—: పాత్రలు :—

సత్యం — సుశీల

జానకి — విశ్వం

ముకుందరావు

రచన: శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

జానకి: ఆయనతో నీకేమిటిసంబంధం? ముకుందరావు సంగతి ఆలోచించ వలసిన మనిషి సుశీల.

సత్యం: తనని పెళ్ళాడాలని ఉన్నట్టుకూడా సుశీలకు తెలియకపోతే సుశీల ఆడదే కాదు.

జా: అదేం మాట? సుశీలకు దివ్య దృష్టి ఉందా? నువు చెప్పక పోతివి, నన్ను చెప్పనివ్వక పోతివి.

స: ఇంకొకరు నిన్ను ప్రేమిస్తే ఆ విషయం తెలియటానికి దివ్య దృష్టి అవసరం లేదు. తెలుస్తూనే ఉంటుంది.

జా: తెలియటానికి నువ్వేం చేశావంటాను?

స: నాలో ఉన్న ఉత్తమ గుణాలు సుశీల దగ్గిర ప్రదర్శించాను. నాకు తెలిసి సుశీల వరకు ప్రేమకింకొక దారిలేదు—కామోద్రేకానికి ఉంది గాని....అయినా ఇదంతా ఎందుకు చర్చించటం. ఇప్పుడనవసరం. విశ్వం కాకుండా సుశీలను నేనే పెళ్ళాడాలని కోరుకోవటం సుశీలకూ ద్రోహమే, విశ్వానికీ ద్రోహమే.

జా: నీ వేదాంతం నాకాత్మే నచ్చలేదు. అంత మాత్రానికి నాకర్థం కావటం లేదనుకోకు....అన్నం పెడతాను పద.

\+ + +

(సుశీల వాళ్ళ ఇల్లు)

సుశీల: కాఫీలోకి పంచదార సరిపోయిందా? మా ఇంట్లో కొంచెం తక్కువే వేసుకుంటాం.

విశ్వం: నేను కూడా కాఫీ తియ్యగా తాగలేను. (కొంచెం ఆగి) ఇవాళ సత్యం గాని, జానకి గాని ఇటుకేసి రాలేదుగా?

సు: ఇంకా లేదు. ఏం?

వి: పాపం సత్యం. నిన్నరాత్రి వాడి విషయం తెలిసినప్పటినుంచీ నేను వాణ్ని మరిచిపోలేకుండా ఉన్నాను.

సు: ఏం తెలిసిందీ?

వి: వాడు నిన్ను చేసుకోవాలనుకున్నట్ట గ్గాదూ? (సుశీల మాట్లాడక పోవటం చూసి) నీకు తెలీదా?

సు: నాతో ఆయన ఎప్పుడూ చెప్పలేదు. మీతో అన్నారా?

వి: పెళ్ళి చూపులకు వస్తున్నది నేనే నని తెలియక పూర్వం అనేశాడు. నిన్న రాత్రి మీరంతా ఎదురు చూస్తున్నది నేనే నని తెలిశాక, పాపం వాడెంత బాధ పడ్డాడో మరి.

సు: మీరా విషయం అంతసేపు దాచిపెట్టి అట్లా ఎందుకు బయట పెట్టారో నాకిప్పటికీ అర్థం కాలేదు. డ్రామెటిక్‌గా ఉండాలనా?

వి: (ఆదుర్దాగా) ఛీ, ఛీ, నాదంత చవుకబారు బుద్ధి కాదు. ప్రమాణాల్లో నీకు నమ్మకం ఉంటే, ప్రమాణం చేసి చెబుతాను. నేనది కావాలని చేసిన పని కాదు పరిస్థితులు నన్ను చాలా ఇరుకులో పెట్టాయి వినటానికి ఓపిక ఉంటే చెబుతాను.

సు: చెప్పండి. నాకిప్పుడు మించిపోయే పని ఏమీలేదు.

వి: నీకూ వాళ్ళకూ పరిచయం ఉందని నాకు తెలిసే తెలియదు. నేనిక్కడికి వచ్చే టప్పుడు వాళ్ళిద్దర్నీ వెంట బెట్టుకుని మరీ వద్దా మనుకున్నాను. వాళ్ళింటికి అరా ఏరూ మర్య వస్తానన్నాను. కాని మీ కాలేజీ హిస్టరీ లెక్చరర్ రామనాథం గారు కనిపించి మాటల్లో పెట్టారు. నేను సత్యం కోసం వచ్చేసరికల్లా నువ్వక్కడే ఉన్నావు. వీలు చేసుకుని వాళ్ళతో రహస్యంగా నావని చెబుదామనుకుంటుండగా నువ్వే నేను చూడబోయే పిల్లని తెలిసిపోయింది. ఆస్థితిలో నేనే పెళ్ళి చూపులకు వచ్చిన వాణ్ణని బయట పెడితే నీ స్థితి ఆక్వర్డ్‌గా తయారవుతుందేమోనపించింది. ఆ బర్దం దేనికి? మిమ్మల్ని మీ యింటికి పంపేసి నా దారిన నేను గుట్టు చప్పుడు కాకుండా తిరిగి వెళిపోదామనుకున్నాను. అది నువ్వే పడనిచ్చావు కావు. ధర్చినట్టు నీవెంట వాళ్ళతో పడి ఇక్కడికి వచ్చేశాను. అప్పటికి కూడా నా ధైర్యమేమంటే, నేనే పెళ్ళి చూపులకు వచ్చానని ఎవరూ తెలుసుకోలేరు గదా అని. పెళ్ళి చూపులనాడు రాలేదనీ, మోసగించాడనీ మీరనుకునే వాళ్ళు. భోజనాలుచేసి ఎవరి దారిని వాళ్ళు వెళ్ళేవాళ్ళం. కాని అట్లాగూ జరుగలేదు.

నువ్వూ మీ నాన్న ఆవతలికి వెళ్ళిన సమయంలో సత్యం తన రహస్యం కాస్తా బయట పెడ్తేశాడు. వాడు నిన్ను పెళ్ళాడతానని మీ నాన్నను అడిగాట్ట. ఆయన నిరాకరించాట్ట. ఆమాట వినగానే నాకు మతిపోయినంతపని అయింది. కనీసం సత్యం కోసమన్నా నేను నా రహస్యం దాచిపెట్టాలి. ఈ నిర్ణయానికి వచ్చిన క్షణం నుంచీ ఏదో అవేదన బయలు దేరింది. నే నింకోసారి పెళ్ళి చూపులకు రావాలన్నమాట. అది ఆరు నెలలకే వచ్చుతుందో, ఏడాదికే వచ్చుతుందో. ఈ లోపల నిన్నెంతమంది వచ్చి చూసి పోతారో నేనేమో బోలెడు పనులు మీదవేసుకున్నాను. వాటిలో మునిగిపోయానంటే నేను త్వరగా బయట పడలేను. నువ్వు తప్ప నాకింకో భార్య అవసరం లేదని నా అంతరాత్మ చెబుతున్నది. నిన్ను పెళ్ళాడే అవకాశం నాకున్నదీ, లేనిదీ తేల్చుకోకుండా ఎలా వెళ్ళను? నాగతి అడకత్తిరిలో చిక్కిన పక్కలాగా అయింది. సత్యం ఛాన్సు కాస్తా పోయింది. ఇంక వాడికోసం నేను నా మనస్సును అణిచి పెట్టుకుని మాత్రం లాభం ఏమిటి? నా అదృష్టం కూడా పరీక్షకు పెడితే పీడ విరగడ అయిపోతుందనిపించింది. ఇప్పుడు కూడా ఒకటి పెట్టగలను....సత్యానికి ఏపాటి అవకాశం ఉందని తోచినా నేను బయటపడి ఉండను.

సు: (కొంచెంసేపు మౌనంగా ఉండి) అయితే మీరు నన్ను పెళ్ళాడాలని అప్పటికే నిశ్చయించారన్నమాట.

వి: లేకపోతే బయట పడతానా?

సు: నన్ను గురించి ఏజానికి మీకేమీ తెలియదు గద.

వి: ఏముంది తెలియటానికి? నువ్వు పుట్టిన తేదీ ఏమిటో, ఏకేం కూర ఇష్టమో, ఏం పుస్తకాలిష్టమో, ఏం సినిమాలిష్టమో తెలిస్తే నిన్ను గురించి నాకు బాగా తెలిసినట్టా? నాకంటె సత్యం నిన్ను బాగా ఎరుగుననుకోవాలా? నాకు నమ్మకం లేదు.

సు: మరి తెలుసుకోవటమంటే మీ ఉద్దేశం ఏమిటి?

వి: నేను పదేళ్ళ వాణ్ణయి ఉండగా ఆడపిల్లల స్కూలు పక్కగా పోతూ పది మంది పిల్లల్ని చూశాను. వెంటనే నాకు అందులో ఒక పిల్లమీద ప్రేమ కలిగింది, అది నాకొక ప్రణయం. ఆ పిల్ల ఎవరో, పేరేమిటో కూడా నాకు తెలీదు. తరువాత ఎన్నో రోజులపాటు నాకా పిల్ల జ్ఞాపకం వచ్చి ఏదో ఆనందం కలిగేది. మరీ కొన్నేళ్ళకు రైల్లో కనిపించిన ఒక అమ్మాయిని నాకన్న అయిదారేళ్లు పెద్దదాన్ని ప్రేమించి ఆ ఆనందంలో చాలా కాలం మునిగితేలాను. ఇట్లా ఎంత మందిని ఎన్నిసార్లు ప్రేమించానో నాకిప్పుడు సరిగా జ్ఞాపకం లేదు. వాళ్లెవర్నీ నేను న్యాయంగా ఎరగను. అంత మాత్రాన నా ప్రేమ అబద్ధం కాదు: ఆ ప్రేమలో ఉండిన లోపం వేరే ఉంది. అదేమిటంటే వాటికి నిలవ పీడలేక పోవటం. నాకు నా జీవితం మీద అధికారం ఏర్పడి, నాకు కొన్ని జీవితాశయాలు కలిగే సమయానికి నాకు ప్రేమలోనే నమ్మకం పోయింది. అది పనిపాటా లేని వాళ్ళ సోమరి వ్యాపకంగా నాకు తోచింది. నేను చేయదలిచిన పనులకు ఇన్‌స్పిరేషన్ ఇచ్చే మనిషిని నేను ప్రేమించటమే గాక, ఆ ప్రేమకు ఒక ఆశ్రయంకూడా ఇవ్వగలుగుతానని నాకింత కాలమూ తోచలేదు. తోచగానే పేపర్లలో ప్రకటన చేశాను. చాలమంది సమాధానాలూ రాశారు. సత్యం సహాయంతో ఈ ఉళ్ళోనే అన్వేషణ ప్రారంభిద్దాం గదా అనుకుంటే ఇలా పరిణమించింది. ఏమైనా, నేను చూసిన మొదటి మనిషే నాకింత సంతృప్తి కలిగిస్తుందనుకోలేదు. మీనాన్న గారితో నిన్ననే మాట్లాడాను. ఆయన నా విషయంలో సుముఖంగా ఉన్నట్టు నేనర్థం చేసుకున్నాను. అయితే నాకు కావలసింది, నీ సమ్మతి. దానికి తొందర ఏమీ లేదు. ఒక ఏడాది లోపల నీ అభిప్రాయం నాకు చెప్పు. ఈనాటి సమాజంలో అడదాని పరిస్థితి ఏమిటో నాకు తెలుసు. తొందర పడటం వివేకం కాదు. నీ మేలు కోరిన వారందరి సలహాలు తీసుకోవటం మంచిది. నాలో ఉండే సుగుణాలు ఎవరినడిగినా చెబుతారు. నా అవలక్షణాలను నీ వంతట నువ్వే తెలుసుకో వలసి ఉంటుంది. అదీగాక నా వంటి వాణ్ణి చేసుకోవటంతో హెచ్చు బాధ్యత ఉండవచ్చు. నేను ముందూ వెనకా చూడకుండా పెద్ద పెద్ద బాధ్యతలు మీద వేసుకునే దురలవాటు కలవాణ్ణి. నాకు భార్య అయే మనిషి ఆ బరువు మోయ వలసి ఉంటుంది.

సు: నేను కూడా ఎంతబరువు మోయటానికి అర్హురాలినో మీ రాలోచించుకుని మరీ నిర్ణయానికి రావటం మంచిదేమో. నాకు పెళ్ళిగురించి దాదాపు ఏప్రత్యేకమైన ఉద్దేశాలూ లేవు. అందరూ పెళ్ళాడాల్లే కనిపిస్తోంది. అందుచేత నేనూ ఆడేస్తాను మా నాన్న ఫలాని సంబంధం చేసుకోతంటే మారు మాటాడకుండా చేసుకుందామనే ఉద్దేశంలో ఉన్నాను.

వి: అది మరీ పాత పద్ధతేమో?

సు: నేను పాతకాలపు దాన్నే నేమో.

వి: అంత ముఖ్యమైన విషయం గురించి అంత అనుమానంగా మాట్లాడితే ఎలా?

సు: నేను ఉన్నసంగతి చెప్పాను. మా నాన్న నాకు చాలా సంబంధాలు చూశాడు. వదిలేశాడు. నే నెన్నడూ ఆ విషయంలో జోక్యం కలిగించుకోలేదు.

వి: ఈ సారి ఆయన నాకు ముముఖుడుగా కనిపిస్తున్నాడు గనక నువ్వు స్వతంత్రంగా ఆలోచించి నాకు నీ అభిప్రాయం తెలిపితే సంతోషిస్తాను.

సు: అలాగే లెండి.

వి: నే నీ రాత్రి బండికే బయలుదేరి వెళ్ళిపోతున్నాను. నా అడ్రస్ మీ నాన్న గారి దగ్గిర ఉన్నది. నే నెక్కడ ఉన్నా ఆ అడ్రస్‌కు రాస్తే అందుతుంది.

సు: వెళ్ళే లోపల సత్యం వాళ్ళను చూస్తారా?

వి: వీలుపడితే చూస్తాను. కాని టైముంటుం దనుకోను.

ముకుంద: (వస్తూ) అమ్మాయ్: బీరువా తాళం చెవి చూశావా? ఏం, విశ్వనాథం? రేపా నీ ప్రయాణం?

వి: లేదండీ. ఇవాళే. బయలుదేరబోతున్నాను. ఊళ్లో కాస్త పని మానుకుని స్టేషన్ చేరుకుంటాను.

ము: నేను రేపో, ఎల్లుండో ఉత్తరం రాస్తాలే. నువ్వు మాత్రం వెంటనే జవాబు రాయి.

వి: రాస్తానండీ. మరి నేను వెళ్ళొస్తాను.

ము: అప్పుడే ప్రయాణమే? సరే వెళ్ళిరా.

వి: వస్తాను, సుశీలా.

సు: మంచిదండీ. (అతను వెళ్ళేదాకా ఆగి) నేను చూడలేదు నాన్నా?

ము: ఏం చూడలేదు?

సు: తాళం చెవులు.

ము: ఏం తాళం చెవులు?

సు: బీరువావి.

ము: ఏం బీరువా?

సు: ఏం లేదులే.

ము: ఏమీ బంటా దతను?

సు: నా అభిప్రాయం కావాలిట.

ము: చెప్పెయ్యక పోయావా?

సు: నాకే అభిప్రాయమూ లేందే?

ము: అభిప్రాయం లేకపోవటమేమిటి? విషేషం లాంటి సంబంధమైతేనూ.

సు: తరవాత రాస్తానని చెప్పాను.

ము: సరేననేదానికి మర్లా కవడు దంగా?

సు: నేను సరే ననటానికి ఇంకా నిశ్చయించలేదు.

ము: (ఆశ్చర్యంగా) అదేమిటి?

సు: అంటే నా కర్థం కాలేదు. నేను ఆలోచించ నవసరం లేదనా? ఆలోచించకోవటం నాకు చాత కాదనా?

ము: అతనికే వంకలు వచ్చిందీ అని?

సు: మిగిలిన వంకల సంగతికేం గాని రోజూ అతని కెదురుగా కూచుని ఆ ఉపన్యాసాలు వినటం నా వల్ల అవుతుందో లేదో ఆలోచించాలి. మాట్లాడటం మొదలుపెడితే ఆపదే.

ము: మాట్లాడటం చాతయిన వాడు గనక మాట్లాడతాడూ? మూగ మొద్దును చేసుకుంటే నీకు సుఖంగా ఉంటుందా?

సు: చాతయితే మాట్లాడమను. ఎవరొద్దన్నారు. ఎంతసేపూ తన పోదేనా? అందరి జీవితాలూ తన చుట్టూ ప్రదక్షిణం చేస్తున్నాయని అతని ఉద్దేశం.

ము: ఇలువంటివేవో ఊహించుకుని నిశ్చేషం లాంటి సంబంధం పోగొట్టావంటే ఆ తరవాత అఘోరించావి. (పోతూ) ఆలోచించుకో.

జా: (వస్తూ) ఇంట్లో ఉన్నావులోయ్? ఉండవేమో నని భయపడుతూ వచ్చా.

సు: కూచో. జానకీ. మీ అన్నయ్య రాలేదా?

జా: విశ్వం వచ్చి నిలుచుకు పోయారు. అతన్ని రైలెక్కించి వస్తాట్ట. ఏం? ఏమయింది? మాట్లాడు కున్నారా?

సు: అతను మాట్లాడాడు. నేను విన్నాను.

జా: ఏమంటాడు?

సు: నన్ను చేసుకుంటాట్ట.

జా: కంగ్రాచు లేషన్స్. సత్యం కూడా నువ్వు చాలా అదృష్ట వంతురాలి వంటున్నాడు.

సు: (వ్యంగ్యంగా) ఇంత అదృష్టానికి నేను తగుదునా అనుకుంటున్నాను.

(మిగతా ప్రక్క పేజీలో)

మీకు ఆనందము నిచ్చు బీడీలు!



పోస్టు బాక్సు నెం. 31. చిత్తూరు.



భారత రత్న శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ఈ నెల 6 వ తేదీని బెంగుళూరుకి వచ్చినప్పుడు విమానాశ్రయంలో తీసిన చిత్రం. ఎడమనుంచి కుడికి: శ్రీ కె. సి. రెడ్డి (కేంద్ర పరిశ్రమల మంత్రి) శ్రీమతి ఇందిరా గాంధీ, శ్రీ నెహ్రూ, మైసూరు రాజప్రముఖ్, శ్రీ కె. హనుమంతయ్య, భారత రత్న సర్. యం. విశ్వేశ్వరయ్య గార్లు.

అడవిగాచిన వెన్నెల

(ప్రక్క-పేజీ తరువాయి)

జా: (ఆశ్చర్యంగా) అదేమిటి?

సు: (నవ్వుతూ) అచ్చగా మా నాన్న అడిగినట్టే అడిగావు.

జా: కొంపతీసి విశ్వం నచ్చలేదా?

సు: నువ్వు అతన్ని నాకన్నా బాగా ఎరుగుదువుగా? నువ్వు అయితే చేసుకుంటావా?

జా: ఎందుకు చేసుకోకూడదూ? విశ్వం నన్ను పెళ్ళాడతానంటే, చేసుకుందామా వద్దా అని నాకు అనుమానం రాదనుకుంటా.

సు: నిన్ను చేసుకుంటానని అతను అడగనందుకు నీకేమీ విచారంగా ఉన్నట్టు కనబడదేం?

జా: విచారం లేదు గనకనే.

సు: అతనంతగా చేసుకోదగిన వారైతే నీకు కాస్తయినా విచారం ఉండొద్దూ.

జా: ఎందుకుండాలో నాకర్థం కాలేదు. నేను చేసుకోవటానికి ఇష్టపడే వాళ్ళు చాలా మంది ఉన్నారు. వాళ్ళు చేసుకోక పోయితే అని ఏడుస్తూ కూచోనా?

సు: ఆమాట కేమనాలో నాకు తెలీటం లేదు. నన్ను చేసుకోకపోతే మీ సత్యం బాధపడతారు. ఎందుకూ?

జా: (ఆశ్చర్యంగా) నీకెవరు చెప్పారు?

సు: ఇటువంటివి దాగుతాయా? విశ్వం చెప్పాడు సత్యం కోసం నన్ను విడిచి పెడదామనుకున్నట్టు. సత్యానికి అవకాశం లేదుగదా అని ఒప్పుకున్నట్టు.

జా: అవును అట్లాగే మాట్లాడుతారు.

సు: నువ్వు భరించగలవేమో గాని, నేను ఆ రకం సంధానపు అసలు భరించ లేను.

జా: మీ ఇద్దరికీ ఎందుకో మొదటి నించీ పడటం లేదు. నిన్న సాయంకాలం మా యింటికి వచ్చి. విశ్వాన్ని చూడక ముందే పెళ్ళి పడగొట్టాలన్నావు జ్ఞాపకముందా?

సు: ఎందుకు జ్ఞాపకం లేదూ? అతను వ్రాసిన ఉత్తరం చూస్తేనే మండిపోయింది. కాని మనిషి మాత్రం ఉత్తరమే నయమనిపించేట్టు మాట్లాడాడు.

జా: అయితే ఇంతకూ విశ్వాన్ని చేసుకోవా?

సు: చేసుకోను.

జా: అతనితో చెప్పేశావా?

సు: లేదు. నాన్నతో చూచాయిగా అన్నాను.

జా: ఆయనేమన్నాడు?

సు: ఆయనకు చేసుకోవాలనే.

జా: అయితే మీ యిద్దరి మధ్యా ఒక యుద్ధం ఉందన్నమాట.

సు: ఏమీ యుద్ధం లేదు. మనం ఒక పని చెయ్యగూడదనుకున్నా, చేసి తీరాలనుకున్నా ఒకరు అవలేరు.

జా: అట్లా అయితే సత్యాన్ని చేసుకోవోయ్. చాలా సంతోషిస్తాడు.

స: జానకీ.

జా: ఓయ్, ఓయ్, ఇక్కడున్నాం రా.

స: నువ్వొచ్చి ఎంతసేపయింది?

జా: ఇప్పుడే. రైలు వెళ్ళిందా. అతను వెళ్ళాడా?

స: ఆ. సుశీలతో మరిమరీ చెప్పమన్నాడు.

సు: ఏమనీ?

స: తన భవిష్యత్తంతా నీ చేతిలో ఉన్నదని.

సు: ఆ భవిష్యత్తు విలువ కూడా తెలిస్తే సంతోషిద్దును.

స: వాడి భవిష్యత్తుకేం? దివ్యమైనది.

సు: అతను పెళ్ళి ప్రయత్నం చెయ్యటం ఇదే మొదలా? అదివరకేమన్నా చేశాడా? అతన్ని అదివరకు ఏ ఆడదన్నా చేసుకోనన్నదేమో తెలుసుకోవాలని ఉంది.

స: తెలిసినట్టుగా అడిగావే.

సు: చెప్పండి, చెప్పండి.

స: మేం బియ్యే చదివే రోజుల్లో చిదానందమని మాకొక క్లాస్‌మేట్ ఉండేవాడు. వాడి చెల్లెలు సీత అని ఉండేది. ఆ పిల్లను పెళ్ళి చేసుకుందా మనుకున్నాడు చిదానందం ద్వారా అడిగించాడు. ఆ పిల్ల చాలా అందంగా ఉండేదిలే. ఆ అమ్మాయిని చూసి ఆనందించటం కోసం చిదానందంతో చాలామంది స్నేహం చేసుకున్నారు కూడా. ఆ పిల్ల పీజీ పెట్టడటానికి ఒప్పుకోలేదు.

సు: అమ్మయ్య. అయితే నేను లోక విద్దూరమైన పని చెయ్యటం లేదన్న మాట.

స: (అయోమయంగా) అంటే నువ్వు కూడా....

సు: అవును. నేనతన్ని నిరాకరించబోతున్నాను.

స: అదేమిటీ?

సు: "అదేమిటీ? అదేమిటీ?" ఇది వరకే ఆ ప్రశ్న రెండుసార్లు భరించాను. ఇక భరించేది లేదు....అదీ గాక, నన్ను చేసుకోదలిచిన వాళ్ళంతా మా నాన్నకు కోర్టింగ్ పెడతా రెందుకో నాకర్థం కాలేదు. నేనేమైనాను?

స: నిన్ను చేసుకోవాలని ఉందని మీ నాన్నతో చెప్పాడా?

సు: ఆయన చేత బొనానిపించుకుని నాతో చెప్పాడు. నాన్న కాదని ఉన్నట్లయితే, మీలాగే తలవంచుకు వెళ్ళిపోయి ఉండేవాడనుకుంటా. నిర్ఘాంత పోకండి. నాకంతా తెలిసింది. నా పెళ్ళి కెవరూ ఏడెంట్లు లేరు. నన్ను పెళ్ళాడ దలచిన వారు దయ చేసి నన్నే నేరుగా అడిగితే బాగుంటుంది. (వెళ్ళిపోతుంది)

స: (నిర్ఘాంత పోయినట్టుగా) ఏమిటిది, జానకీ? అంతలో సుశీలకు ఎవరిమీద అంత కోపం వచ్చింది? ఎందుకలా వెళ్ళిపోయింది?

జా: ఏమో, నన్నడుగుతావేం? వెళ్ళి సుశీలనే అడుగు. నువ్వేగా వాళ్ళ నాన్న నడిగిన వాడివీ.....

5. సత్యం ఇల్లు

సీత: సత్యనారాయణరావుగారుండే ఇల్లు ఇదేనండి?

సుశీల: ఎవరండీ? లోపలికి రండి.

సీ: దూరపు బంధుత్వం లెండి. ఉన్నారా?

సు: ఉన్నారు. స్నానం చేస్తున్నారు.

సీ: జానకి ఉందా?

సు: ఉన్నది. (గొంతెత్తి) జానకీ? ఎవరో బంధువులు.

సీ: మీరు....?

సు: సత్యంగారి భార్యను.

సీ: ఓహో. మీమూలానేనా ఆ విశ్వనాథం ఇతుకంతా భ్రష్టయిందీ?....నువ్వుల కన్నాను, ఏమనుకోకండేం?.... ఏం జానకీ, జ్ఞాపకం ఉన్నానా?

జా: అరే సీత. ఎంత మారిపోయావ్ ఎక్కడ్నుంచి ఊడిపడ్డావ్?

సీ: మేం నిన్న నేవచ్చాం. మా ఆయనకీ వూరు బదిలీ అయింది. బియ్యే పాసయావుటకాదూ?

జా: ఏం పాస్‌లే. క్లాస్ లేదు.

సీ: మా చిదానందానికి డాక్టరేట్ వచ్చింది. తెలుసా?

జా: (సంతోషంగా) నిజం? ఎక్కడో ఉద్యోగం చేస్తున్నాడని విన్నానే.

సీ: ఉద్యోగమైతేనేం? రిటైర్మెంటు అవకాశం ఉన్న ఉద్యోగం. విశ్వాన్ని చెయ్యమని మా చిదానందం సలహా యిస్తే చెయ్యనన్నాడు. ఆయన గారికి ఆ ఉద్యోగం అసలే లేదుట. ఒక్కసారిగా నేషనల్ కెమికల్ లేబరేట్రీ డైరెక్టరయి పోవాలని ఉంది; మానవుడికి. మా అన్నయ్యకు కంపెనీవాళ్ళు మంచి ఇంక్రిమెంటిచ్చారు. పై దేశాలకు కూడా పంపిస్తారుట.

సు: ఓహో. జ్ఞాపకం వచ్చింది. మీరే కాదు, విశ్వంగారు పెళ్ళాడతానంటే ఒప్పుకోండీ? కంగ్రాచులేషన్సు.

సీ: థాంక్స్. నేను అతన్ని చేసుకోనన్నానని మా అన్నకు చాలా కోపం వచ్చింపండోయ్, కాకపోయినా నావంటి ఫోర్తుఫారం గ్రాడ్యుయేట్‌కు అంత గొప్ప వాణ్ణెందుకు చెప్పండీ? మా ఆయన బాంకింగ్ చదివి గుమాస్తాగిరీ చేసి మెల్లిగా ఏజెంటు పని సంపాదించుకున్నారు. సంసార పక్షంగా ఒడుదుడుకులు లేకుండా ఇట్లా బతుకుతున్నాం.

సు: విశ్వం ఏం చేస్తున్నట్టూ.

సీ: రెండు నెలల కిందటి దాకా, తన జీవితం అడవి గాచిన వెన్నెల అయిపోయిందని స్నేహితులకు ఉత్తరాలు రాశాడు తిండికి కూడా లేని పరిస్థితి ఏర్పడేసరికి కర్నూలు వెళ్ళి ఎవరినో పట్టుకుని గుమాస్తా పని సంపాదించాడు.

జా: ఇంతకాలం బతికి ఇంటి వెనక చచ్చినట్లు.

సీ: తాను ప్రపంచాన్ని తల్లకిందులు చెయ్యబోతున్నానని అందర్నీ నమ్మించాడు. ముఖ్యంగా తన స్నేహితులను నమ్మించాడు. పోనిస్తూ, ఈ మగవాళ్ళంత అమాయకులుండబోరు. నాకు మొదటి నుంచీ తెలుసు, అతను వొట్టి పోచికోలు రాయుడని.

సు: అతనికి గొప్ప పనులు చెయ్యాలనే ఆశ వున్నది గాని, ఆత్మ విశ్వాసం లేదు. తాను పైకి వస్తానని చెప్పెయ్యగానే అందరూ పట్టి పైకి ఎత్తేస్తారని ఆశపడ్డాడు. తాను పైకి రాలేక పోతే అందుకు ఇతరులను జవాబుదారీ చెయ్యటానికి కూడా సిద్ధపడ్డాడు.

స: (వస్తూ) జానకీ, ఇదుగో ఉత్తరం చిదానందం నాకో ఉత్తరం. చిదానందం నాకో ఉత్తరం రాశాడు. ఇప్పుడు వాడు డాక్టర్ చిదానందం.

జా: ఎవరొచ్చారో చూడు.

స: (ఆశ్చర్యంగా) అరె, సీత.

సీ: దబ్బునే గుర్తు పట్టారే? అంతా మారిపోయా నంటున్నారండీ.

స: పెళ్ళి అయితే అందరూ మారతారు. మా సుశీల ఎంత మారింది.

సీ: అవిడ మారటం సంగతి నాకు తెలీదు గాని అవిడ తన జీవితాన్ని అడవి గాచిన వెన్నెల చేసేసిందని మీ స్నేహితుడు విశ్వనాథం గారు అందరి తోనూ చెప్పుకుని వాపోతున్నారు.

సు: పోనివ్వండి, పాపం. నేనాయనకు అందుకైనా పనికి వచ్చాను. నేనే లేక పోతే ఆయన పైకి రాకపోవటానికి వంకే దొరక్కపోను, నా మీద ఆధారపడి పైకి రాదలచుకున్న మనిషి నాతో చెప్పకుండానే పైకి వచ్చే కార్యక్రమం ఎందుకు చేసుకోవాలి?

స: నీ కేమన్నా బాధస్తమా ఏమిటి? వాడు బాగుపడలేదని స్నేహితులం విచారపడతామే గాని, నీ మూలంగా వాడు బాగుపడలేక పోయాడని ఎవరన్నా నమ్ముతారా?

జా: (ఆత్రంగా) ఏమయ్యా అందరూ ఒక్కసారి ఈ వుత్తరం వినాలి. దయచేసి .....డియర్ జానకీ, ఈ వుత్తరం చూసి నువ్వు ఆశ్చర్య పడవద్దు. నీకు తెలిసే వుండవచ్చు— నా ఆశయాలన్నీ మంట కలిసిపోయాయి. నా జీవితం అడవి గాచిన వెన్నెల్లి అయిపోయింది.

సీ: విశ్వం.

జా: నేను అప్పర్ డివిజన్ గుమాస్తాగా పని చేస్తున్నాను. పన్నీ ఊబి నుంచి పైకి లాగటానికి సహాయపడే వా రెవరూ కనిపించరు. పటుక్కున నువ్వు జ్ఞాపకం వచ్చావు. వెంటనే నా ఆశలన్నీ నీ మీదికి మళ్లాయి"....ఇక మిగిలిందంతా చదవటం దేనికీ? తనని నేను పెళ్లాడాలిట.

సు: అతనడిగితే ఒప్పుకుంటానన్నావు కాదుటోయ్. ఒప్పుకో.

జా: తప్పకుండా ఒప్పుకుంటాను. నేను మీలాగా ప్రబంధ నాయికను కాను.

సీ: అట్లా ఎన్నటికీ జరగటానికి వీల్లేదు. కావలిస్తే మా చిదానందాన్ని చేసుకో.

జా: నేను చేసుకోనంటే ఆ విశ్వం తన జీవితం నామూలంగా అడవిగాచిన వెన్నెల అయిందంటాడేమో.

సీ: అడవి గాచిన వెన్నెల కాదు. వెన్నెలకానిన అడవి. అదీ తనలు సంగతి.

—[స మా ప్త ము]

FOR ONE MONTH ONLY
CONCESSIONAL RATE
AT HALF PRICE
GUARANTEED 3 YEARS
GERMAN ALARM 24/-
SUPERIOR 24/-
POCKET WATCH 24/-
JEWELS WATER PROOF
JEWELS ROLLED GOLD
JEWELS ROLLED GOLD
NUMBERS CASE
SISTA WATCH CO
POST BOX 2508, BOMBAY-2